ప్రజాశక్తి
ఆదివారం 9 జూన్ 2024 8 పేజీలు
తిరుపతి చిత్తూరు



అయోమయంలో టౌన్ బ్యాంక్ పాలకవర్గం

కూటమి పార్టీలోకి రావాలని ఒత్తిడి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరుపతి కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలకవర్గంలోని వైసిపి చెందిన సభ్యులకు గడ్డు పరిస్థితిని ఎదుర్కొక తప్పేలా లేదు.. టౌన్ బ్యాంకు పాలకవర్గంలోని సభ్యుల పదవీకాలం ఇంకా మూడు సంవత్సరాలు ఉంది.. ఈ మూడు సంవత్సరాలు టౌన్ బ్యాంకులో అభివృద్ధి కార్యాక్రమాలు జరగాలంటే కూటమి ప్రభుత్వం సహకారం అందించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ ఛైర్మన్, డిప్యూటి ఛైర్మన్‌తోపాటు డైరెక్టర్లు అంతా వైసిపికి చెందిన వారే ఉండటం గమనార్హం.

2022 సంవత్సరంలో జరిగిన టౌన్ బ్యాంకు ఎన్నికలల్లో వైసిపి అధికారంలో ఉండటంతో ఏకపక్షంగా ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన అభ్యర్థులతో వైసిపి అభ్యర్థులు పోటీ చేశారు. అయితే నామినేషన్ వేసే సమయంలో బిజెపి, జనసేన, టిడిపి పార్టీలకు చెందిన అభ్యర్థులను బలవంతంగా బరిలో నుంచి తప్పించడం జరిగింది. మరికొందరిపై పాత కేసులు పెట్టి వారిని హింసించడమే కాకుండా బరిలో నుంచి మానుకునేలా బెదిరించారు.

ఇక పోలింగ్ రోజున వైసిపికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను, నాయకులను వారివారి ఇళ్ల వద్దే గృహనిర్బంధం చేసి పోలింగ్ కేంద్రాల్లోకి రానివ్వకుండా చేశారు. దీంతో ఏకపక్షంగా వైసిపి అభ్యర్థులు దొంగ ఓట్లు వేసుకొని టౌన్‌బ్యాంకు ఎన్నికలో ఏకపక్షంగా గెలుచుకోవడం జరిగింది. అప్పట్లో ప్రతిపక్షం పెద్దఎత్తున ఆందోళన చేయడమే కాకుండా ఎన్నికల అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపానపోలేదు.

తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో వైసిపికి చెందిన పాలకసభ్యులు విచ్చలవిడిగా రుణాలు ఇతరులకు తమ బంధువులకు ఇప్పించడం జరిగింది. దీనిపై అనేక ఆరోపణ కూడా రావడంతో వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. టిడిపికి చెందిన మాజీ టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ పులిగోరు మురళీ కష్ణారెడ్డిని ప్రస్తుతం టౌన్‌బ్యాంక్ పాలకవర్గం ఆయన్ను వేధించడం జరిగింది. టౌన్ బ్యాంకులో రుణాలు తీసుకున్న తెలుగుదేశం, జనసేన పార్టీ

2 లో

రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

భారీ స్టాంపుల స్కామ్..!

- లక్షల్లో సొమ్ము స్వాహా..

ప్రజాశక్తి- రేణిగుంట

రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంపులు స్వాహా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రేణిగుంట మండలంలో జరిగే క్రయవిక్రయాల సంబంధించిన నగదును సొంత అవసరాలకు వాడుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి జమ చేయాల్సిన నగదు సొంత అవసరాలకు వాడుకొని స్వాహా చేసినట్లు వెలుగులోకి రావడంతో సబ్ రిజిస్ట్రార్ శోభారాణి హస్తమునట్టు రేణిగుంటలో ప్రచారం జరుగుతుంది.

రేణిగుంట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రతిరోజు రిజిస్ట్రేషన్‌లతో కిక్కిరిసిపోయి ఉంటుంది. రోజుకు 20 నుంచి 40 దాకా రిజిస్ట్రేషన్లు జరుగుతూ ఉంటాయి. స్టాంప్ రూపంలో ప్రభుత్వాన్ని చెల్లించాల్సిన డబ్బులు బ్యాంకులో జమ చేయకుండా ఈ నిధులను ఇష్టానుసారంగా వాడుకోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇందులో రేణుగుంట సబ్‌స్టేషన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల హస్తం పెద్దఎత్తున ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత అవినీతి బాగోతం జరుగుతున్నప్పటికీ రేణిగుంట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం సంబంధించిన సబ్ రిజిస్టర్ వివరణ ఇవ్వకపోవడం దారుణం. అయితే స్వాహా చేసిన నిధులు కోట్లల్లో ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అప్పటి ప్రభుత్వ సలహాదారుడుగా ఉన్న సజ్జల రామకష్ణరెడ్డి అండతో రెచ్చిపోయిన సబ్ రిజిస్ట్రార్ శోభారాణి ప్రభుత్వం మారడంతో తలలు పట్టుకుంటున్న కొందరు వైసిపి అనుకూల ఉన్నత అధికారులు విషయాన్ని చిన్నపాటి విచారణతో ముగించడానికి కోటి రూపాయలు డీల్ కుదిరినట్టు సమాచారం. నామ మాత్రపు విచారణతో సరిపెట్టడానికి సన్నాహకాలు జరుగుతున్నాయి. వెలుగులోకి వస్తున్న వైసిపి

2 లో

DEVOTION TO DUTY IS THE WORSHIP OF GOD
శ్రీ శారదా ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ & హైస్కూల్
(Recognised By The Govt, Of A.P)
పెట్రోల్ బంక్ రోడ్డు, రంగాపురం, పలమనేరు.
100% ఉత్తీర్ణత సాధించిన విద్యాసంస్థ
500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు - 41మంది.
॥ క్రమ శిక్షణతో కూడిన విద్యనందించే విద్యాలయం ॥ విజయాలతో వర్ధిల్లుతున్న మన శ్రీ శారదా నిలయం ॥
2023-24 సం॥లో జరిగిన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యాసంస్థ.
ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు.
585 - 550 మధ్య మార్కులు సాధించిన మా విద్యారత్నాలు

P. JADEN KHAN	M. PAVAN KUMAR	C. HASINI	C. BHARGHAV	V. SANTOSH	T.A. FARAZ	K. BHANU PRAKASH	S. ARSHIYA THABUSSUM	J. CHARUVARDHAN	S. KEERTHANA	G. KISHORE
HT NO :2420109055	HT NO :2420108677	HT NO :2420108601	HT NO :2420109389	HT NO :2420109097	HT NO :2420109053	HT NO :2420109099	HT NO :2420109577	HT NO :2420109149	HT NO :2420109507	HT NO :2420108837
585 / 600	575 / 600	574 / 600	574 / 600	570 / 600	564 / 600	563 / 600	560 / 600	557 / 600	554 / 600	551 / 600

మా ప్రత్యేకతలు
- 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు IIT & NEET పరీక్షలకు శిక్షణ
- 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ABACUS కోర్సులో శిక్షణ
- KG Section విద్యార్థులకు PLAY WAY METHOD ద్వారా శిక్షణ
- అనుభవజ్ఞులు, అంకితభావంగల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులచే శిక్షణ.

2024-25 ADMISSIONS OPEN
నర్సరీ నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి
వ్యాను సౌకర్యం కలదు.
వివరములకు : G.KrishnaReddy M.A.B.Ed President Cell : 9440459859
K.S.Pushpalatha Reddy B.Com.BEd Correspondent Cell : 9704404097
Garuda Digitals

సాయి శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్
MVR డిగ్రీ కాలేజ్
సాయినగర్ - పలమనేరు
ప్రతి విద్యార్థి పాస్ కావడం
క్రమశిక్షణ పాటించడం
I.I.T (JEE MAINS) - NEET - CA స్పెషల్ కోచింగ్
నేషనల్ లెవల్ గేమ్స్ ప్రోత్సహించడం

COURSES

Intermediate EM/TM	Degree
MPC	B.Com (Computer Application)
BiPC	B.Sc MPCs, MECs, MSCs
MEC	BBA
CEC	BZC

హాస్టల్ వసతి కలదు
అన్ని రూట్లకు బస్సు సౌకర్యం

MVR Reddy
Chemistry
Correspondent
Kishore Kumar
Physics
Academic Director
Pramod Kumar
Maths
Principal
మేమే యాజమాన్యం
మేమే పాఠాలు చెప్తాం
మేమే విద్యార్థుల క్రమశిక్షణ చూస్తాం
హాస్టల్ విద్యార్థులకు డైరెక్టర్ల సమక్షంలో స్టడీ అవర్స్
విద్యార్థులకు సెల్ ఫోన్స్ అనుమతి లేదు
కాలేజ్ సెల్‌ఫోన్ మాత్రమే వాడాలి

LITTLE FLOWER JUNIOR COLLEGE
4-366 C B Road, Greamspet, CHITTOOR

- Cradle of learning for many in Chittoor since 1961
- Centrally located in Chittoor
- Provide better chances for your bright future
- Special concentration on coaching classes
- Focus on all round development
- Spacious class rooms
- Conducive atmosphere
- Laboratories for great experiments
- Expertise teaching faculty
- Home outside of your home
- Hostel Facility

ADMISSION OPEN
Courses Available: JEE, EAMCET, SPOKEN ENGLISH & COUNSELLING
Groups Available: MPC, BiPC, MEC, CEC & HEC
ADMISSIONS ARE OPEN
Contact: Ph 9841847108, 08572-220737
Sisters of St. Anne, Little Flower Junior College, Chittoor

(మొదటి పేజీ తరువాయి)

అయోమయంలో టౌన్ బ్యాంక్ పాలకవర్గం

చెందినవారిని వేధింపులకు గురి చేయడమే కాకుండా వారి ఆస్తులు జప్తు చేస్తామని నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది. అయితే రుణాలు తీసుకున్న కొంతమంది టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన వారు పాలకవర్గం భయానికి అప్పోసొప్పో చేసి మరీ టౌన్ బ్యాంకు రుణం చెల్లించేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో వైసిపికి చెందిన టౌన్‌బ్యాంక్ వర్గంపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. గతంలో టౌన్‌బ్యాంక్ ఎన్నికల్లో వైసిపి ఏకపక్షంగా పోటీ చేసి గెలిచిందని పాలకవర్గం రాజీనామా చేసి దిగిపోవాలని కూటమి నేతలు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. లేదంటే పాలకవర్గానికి ఎలాంటి సహాయ సహకారాలు అందకుండా చేస్తామని కూడా హెచ్చరించిన విషయం తెలిసిందే. లేదంటే టౌన్‌బ్యాంక్ పాలకవర్గం తమ కూటమి చేరిపోవాలని సూచించడం జరిగింది. అయితే కొంతమంది డైరెక్టర్లు కూటమి పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నామని తమను బలవంతంగా పాలకవర్గంలో తొలగించే వద్దని సూచించారు. మరి కొంతమంది డైరెక్టర్లు పరిస్థితిని చూసి వేచి ఉందామని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ పాలకవర్గానికి గడ్డు పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు

డివిడెంట్లు రావాలంటే సహకారం తప్పనిసరి..

తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ ఖాతాదారులకు డివిడెంట్లు రావాలంటే రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం సహకారం తప్పనిసరిగా ఉండాలి. ఆర్‌బిఐ నిబంధనలకు అనుగుణంగా ఈ పాలకవర్గం పనిచేయాల్సి ఉంటుంది. ఏదైనా తేడాలు ఉంటే చర్యలు మాత్రం తప్పవు. ప్రస్తుతం తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో ఇంటిని తనఖా పెట్టుకుని రుణాలు ఇస్తున్నారు. వీటితో పాటు బంగారు తాకట్టు పెట్టి రుణాలు ఇవ్వడమే కాకుండా వ్యాపారస్తులకు కూడా రుణాలు ఇస్తున్నారు. టౌన్‌బ్యాంకులో అభివద్ధి కార్యక్రమాలు జరగాలంటే తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేనిదే ఏ పని జరిగే పరిస్థితి లేదు. దీనిపై టౌన్ బ్యాంక్ పాలకవర్గంలో ఉన్న కొంతమంది డైరెక్టర్లు ఆలోచనలో పడ్డారు. పార్టీ మారాలా లేదంటే రాజీనామా చేసి దిగిపోవాలా అని..?

రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో
భారీ స్టాంపుల స్కామ్..!

అనుకూల అధికారుల అక్రమ రిజిస్ట్రేషన్లు వందలసంఖ్యలో వివాదాస్పద రిజిస్ట్రేషన్‌లు జరిగినట్టు సమాచారం. సబ్ రిజిస్ట్రార్ శోభారాణి గత రెండేళ్లుగా రోజువారి కార్యాలయ నగదు బ్యాంకులో జమచేయలేదని వసూళ్ళు జూనియర్ అసిస్టెంట్ షా బుద్దిన్‌లపై ఆరోపణలు చేస్తున్నారు. బ్యాంకులో జమ చేయాల్సిన నగదు తమ సొంతానికి వాడుకున్న సబ్ రిజిస్ట్రార్, సిబ్బంది ఇన్ని రోజులు సజ్జల పేరు చెప్పి భయపెట్టిన అడ్డగోలుగా దోచేసిన సొమ్ముతో పై అధికారులకు ఎర వేశారు. అయితే వీరిపై అధికారుల చర్యలు తీసుకుంటారు.. లేకపోతే కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం తర్వాత చర్యలు ఉండవచ్చుని సమాచారం.

శ్రీకాళహస్తి- మధురై
బస్ సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నుంచి మధురైకి బస్ సర్వీసు ప్రారంభించినట్లు ఆర్టీసీ డిపో మేనేజరు రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతి డిపో బస్ శ్రీకాళహస్తిలో ప్రతి రోజు సాయంత్రం 5గంటలకు బయలుదేరి... తిరుపతి, వేలూరు, తిరువన్నామలై, తిరుచ్చి మీదుగా మధురైకు మరుసటి రోజు ఉదయం 6 గంటలకు చేరుతుందన్నారు. మధురైలో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు శ్రీకాళహస్తి చేరుతుందన్నారు. శ్రీకాళహస్తి నుంచి మధురైకి టికెట్టు రూ. 1,030లు నిర్ణయించామని ఆయన తెలిపారు. ప్రయాణీకులు ఈ సౌకర్యం వినియోగించుకోవాలని రాజవర్దన్ రెడ్డి కోరారు.

తిరుమలలో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి- తిరుమల: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు శనివారం నాడు ఉదయం ఆకస్మికంగా తిరుమల పోలీస్ కాంప్లెక్స్‌ను సందర్శించి, విస్తతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీవారి భక్తులతో మర్యాదపూర్వకంగా, హుందాగా వ్యవహరించి పోలీసుల ఖ్యాతిని ప్రపంచ స్థాయికి పెంచాల్సిన బాధ్యత మనదే అన్నారు. స్థానిక బాలాజీ నగర్ పరిసరాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి, పర్యవేక్షించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీల వివరాలు పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకొని, వారి కార్యకలాపాలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే పోలీస్ కాంప్లెక్స్ లోని తిరుమల వన్ టౌన్, టూ టౌన్, క్రైమ్ పోలీస్ స్టేషన్లలోని ప్రతి గదిని పరిశీలించి నేరుగా సిబ్బందితో మాట్లాడి, వారు నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, తిరుమలలో శాంతిభద్రతల పర్యవేక్షణ చేస్తున్న విధానం, అలాగే ప్రస్తుతం శ్రీవారి భక్తులకు కల్పిస్తున్న భద్రత ఏర్పాట్లు, క్రౌడ్ కంట్రోల్ గురించి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ శ్రీవారి భక్తులతో నిత్యం మర్యాదపూర్వకంగా, హుందాగా వ్యవహరిస్తూ జిల్లా పోలీసుల ఖ్యాతిని ప్రపంచ స్థాయికి పెంచాల్సిన బాధ్యత మనదే అని జిల్లా ఎస్పీ ఆదేశించారు. తిరుమలలో విధులు నిర్వహిస్తూ భక్తులకు సేవ చేయడం అంటే సాక్షాత్తు శ్రీవారికి సేవ చేయడమే అవుతుందని, అలసిపోయి సేద తీరుతున్న భక్తుల వద్ద నుండి చిన్న పిల్లలను, విలువైన ఆభరణాలను, మొబైల్ ఫోన్స్‌లను దొంగిలించి జీవనం సాగించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన భద్రతను కల్పించాల్సిన ఆవశ్యకత మనపై ఉన్నదని సూచించారు. స్థానిక బాలాజీ నగర్‌లో తరచుగా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిలువరించాలని ఆదేశించారు. అలాగే ఉపాధి కోసం దేశ వివిధ ప్రాంతాల నుండి తిరుమలకు వస్తున్న భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీల వివరాలు పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకొని, వారి కార్యకలాపాలపై నిఘా పెంచాలని, అనుమానితులు, పాత నేరస్తులను తరచుగా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పిలు వెంకట్రావు పరిపాలన, శివరామిరెడ్డి తిరుమల, డిఎస్పిలు వెంకటాద్రి ఎస్‌బి, శ్రీనివాస ఆచారి తిరుమల, రవీంద్రారెడ్డి ఏఆర్, సిఐలు విజయ్ కుమార్ తిరుమల 1 టౌన్, సత్యనారాయణ తిరుమల 2 టౌన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంటలపై ఒంటరి ఏనుగు దాడి

- నిత్యం నష్టపోతున్న రైతన్నలు
- పరిహారంతో సరే.. పరిష్కారం ఏదీ..

ప్రజాశక్తి- సోమల

సోమల మండలం పేటూరు సమీపంలోని కనిగల చెరువు ఇర్లపల్లి సమీప ప్రాంతాల్లోని టమోటా, మామిడి పంట పొలాలపై ఒంటరి ఏనుగు శుక్రవారం అర్ధరాత్రి దాడిచేసింది. మామిడి చెట్లను విరిచి, టమోటా పంటలను తిని తొక్కి నాశనం చేసింది. అంతేకాకుండా పంటలకు ఊతంగా పెట్టిన కర్రలను సైతం విరిచ్చేంది. సమీపంలోని అడవిలో ఒంటరి ఏనుగు తిష్ట వేసి రాత్రివేళల్లో పంట పొలాలపై దాడి చేస్తూ రైతులకు ఆర్థికంగా తీవ్రనష్టాన్ని కలిగిస్తోంది. అప్పులు చేసి పండించిన పంటలు ఏనుగుల దాడిలో ధ్వంసం అవుతూ నష్టాల పాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టిచంద్ర ఇంకా పలువురి రైతులకు చెందిన పంట పొలాలపై ఏనుగు దాడి చేసి పంటనష్టాన్ని కలిగించిందని వారు తెలిపారు. జరిగిన నష్టాన్ని రెవెన్యూ అటవీ అధికారులకు తెలిపి నష్టపరిహారాన్ని రాసి పంపిస్తే పరిహారం ఇచ్చి ఏనుగుల భారి నుండి శాశ్వత పరిష్కారాన్ని మాత్రం చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తరచూ ఏనుగులు దాడులు చేసి చేతికి వచ్చిన పంటలను, వ్యవసాయ పరికరాలను డ్రిప్ పైపులను ధ్వంసం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పంటలు పండించడమే మానుకుని బీడు భూములుగా వదిలివేయాల్సి పరిస్థితి వచ్చేలా ఉందన్నారు. ఇకనైనా అటవీ అధికారులు రైతుల పరిస్థితిని దష్టిలో ఉంచుకొని ఏనుగుల భారీ నుండి పంట పొలాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

విశ్రాంతి ఉద్యోగులకు పింఛను వెంటనే ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

జిల్లాలో వేలాది మంది విశ్రాంతి ఉద్యోగులకు 8వ తేదీ వస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఫింఛన్లు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారినప్పటికీ వేతనాలు ఆలస్యం చేయడం సరైనది కాదని అన్నారు. గత ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం వల్ల ఉద్యోగులు విశ్రాంతి ఉద్యోగులు సరైన సమయానికి జీతాలు, ఫింఛన్లు అందకపోవడంతో వారు ముందుగా చెల్లించాల్సిన రకరకాల వాటికి చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం వల్లనే ప్రభుత్వాని ఇంటికి పంపించిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ట్రెజరీలకు జమ చేసి విశ్రాంతి ఉద్యోగులకు వెంటనే, ఫింఛన్లు ఉద్యోగులకు వేతనాలు బకాయి లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు.

‘మా కుటుంబాలను ఆదుకోండి’

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అనధికారిక మద్యం, ఎర్రచందనం, గంజాయి, ఇసుక అక్రమ రవాణాలను అడ్డుకోవడానికి 2020 జనవరి ఒకటిన ప్రభుత్వ జీవో ద్వారా స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్‌గా 2156 మందిని రిక్రూట్ చేసుకుంది. అయితే ఏ కారణం చూపకుండా 2022 మార్చి 31న తమను పక్కన పెట్టిందని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్ సివిలియన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మచందు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ధర్మచందు మాట్లాడుతూ విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా అంకితభావంతో తాము విధులు నిర్వహించామని, రెండేళ్ల పాటు తమ సేవలను ఉపయోగించుకున్న ప్రభుత్వం ఆ తరువాత రెగ్యులరైజ్ చేస్తుందన్న ఆశతో విధులు చేస్తున్న తమకు ఎటువంటి వ్యక్తిగత టెర్మినేషన్ నోటీసులు ఇవ్వకుండా అధికారులకు ద్వారా మెమోరాండం అందించి గత ప్రభుత్వం నిమ్మకుండి పోయిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డిని మరికొంతమంది మంత్రులను కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్న మాయ మాటలు చెప్పి తమను ఎటువంటి ధర్నాలకు, కోర్టులలో పిల్ వేయడానికి వెళ్ళనివ్వకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అయినా తమ సేవలను గుర్తించి విధుల్లోకి తీసుకొని రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎస్పిఓలు చిట్టిబాబు, రాజశేఖర్, డేవిడ్ పాల్గొన్నారు.

ప్రవేశాల ప్రక్రియను పరిశీలించిన టిటిడి డీఈవో

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో 2024- 2025 సంవత్సరానికి గాను తొలివిడత కౌన్సిలింగ్‌లో భాగంగా ప్రవేశాల ప్రక్రియను టిటిడి డీఈవో డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, తల్లిదండ్రులతో చర్చించి పారదర్శకంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ ప్రాతిపదికన కళాశాలలో జరిగే ప్రవేశాల ప్రక్రియనంతటిని క్షుణ్ణంగా వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు చక్కగా వినియోగించుకుని తల్లిదండ్రులకు కీర్తిని తీసుకురావాలని, ప్రవేశాల ప్రక్రియనంటిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరిని అడిగి ఆరా తీశారు. ఈ ప్రక్రియలో సాంకేతిక విభాగంలో సభ్యులైన ఉదయ్, హరీష్‌లు విద్యార్థినులకు తలెత్తే సాంకేతిక సమస్యలన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కౌన్సిలింగ్ ప్రక్రియ అంతటినీ సజావుగా జరిగేలా చూస్తూ ప్రిన్సిపల్ పర్యవేక్షణలో అధ్యాపక, సిబ్బంది సమిష్టిగా కౌన్సిలింగ్ ప్రక్రియ చేపడుతున్నారు.

నారా లోకేష్‌కు ముక్కంటి ప్రసాదాలు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్‌కు శనివారం తిరుపతి పార్లమెంటు ఎస్టీ విభాగం అధ్యక్షులు ఎం.సుబ్బయ్య ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యులుగా విజయం సాధించడంతో ఉండవల్లిలో సుబ్బయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి 63వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ కె సాంబశివరావు అధ్యక్షతన పశువైద్య కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జీ. కరుణాసాగర్, హైదరాబాద్ కెనరా బ్యాంక్ జోనల్ మేనేజర్, వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి బి. చంద్రశేఖర్, ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.వి. సత్యగోపాల్, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా గత ఏడాది కాలంగా శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జరిగిన అభివృద్ధి, విద్యార్థులు, అధ్యాపకులు సాధించిన విజ యాలను గురించి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి ప్రగతి నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో వ్యవసాయ విశ్వ విద్యాలయ డినాఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి. కరుణాసాగర్, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ బి. చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగించారు. ప్రత్యేక సాంస్కృతిక, వ్యాసరచన, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

ఆటో డ్రైవర్ల ఆగడాలు.. దాడి..!

బెంబేలెత్తుతున్న భక్తులు

ఆటో డ్రైవర్లపై దాడికి పాల్పడుతున్న దృశ్యం

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి) : తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే యాత్రికులు ఆటో డ్రైవర్ల ఆగడాలతో బెంబేలెత్తు తున్నారు. శనివారం ఉద యం తిరుపతి ఆటో డ్రైవర్లకు శ్రీనివాస మంగాపురం ఆటో డ్రైవర్లకు పరస్పరం గొడవలు చోటుచేసుకుని శ్రీనివాస మంగాపురం డ్రైవర్లు తమను కొట్టారంటూ తిరుపతికి చెందిన ఆటో డ్రైవర్లు చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తిరుపతి ఆటో డ్రైవర్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు..సుదూర ప్రాంతాల నుండి శ్రీవారి దర్శనార్థం తిరుపతి చేరుకున్న యాత్రికులను వివిధ స్టాండ్ల నుండి తాము ఎక్కించుకొని తిరుపతి నుండి శ్రీవారి మెట్టు వద్దకు చేర్చి యాత్రికులు శ్రీవారి మెట్లు సమీపంలోని టోకన్లు తీసుకొనే వరకు వేచి ఉండి తిరిగి వారిని అలిపిరి మెట్ల మార్గం దగ్గర చేరుస్తుం టామన్నారు. ఈ నేపథ్యంలోనే శనివారం ఉదయం జీవకోనకు చెందిన దంతం వెంకటేష్ తిరుపతిలో యాత్రికులను ఎక్కించు కొని శ్రీవారి మెట్టు వద్ద యాత్రికులను చేర్చి, యాత్రికులు టోకన్లు తీసుకున్న అనంతరం తిరిగి తిరుపతికి వస్తుండగా శ్రీనివాస మంగాపురానికి చెందిన ఆటో డ్రైవర్లు శ్రీవారి మెట్టు శ్రీనివాస మంగాపురం మధ్యలోని పంప్ హౌస్ వద్ద అడ్డగించి 'మీరు తిరుపతిలో యాత్రికులను ఎక్కించుకుని శ్రీనివాస మంగాపురం వరకే ఆటోలు నడపాలి.. ఆ తర్వాత మేము శ్రీవారి మెట్టు వద్దకు యాత్రికులను తీసుకువెళ్లి తిరిగి శ్రీనివాస మంగాపురంలో వదిలే వరకు ఉండి వారిని తీసుకెళ్లాలి..' అంటూ తమతో గొడవ పడినట్లు వెంకటేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అదెలా సాధ్యమ వుతుంది? అనగానే శ్రీనివాస మంగాపురానికి చెందిన ఆటో డ్రైవర్లు వెంకటేష్‌ను బూతులు తిట్టి తన వెనకనే వచ్చిన తిరుపతి ఆటో డ్రైవర్లు లోకేష్, వంశీలను చేతులు రాళ్లు కర్రలతో కొట్టి గాయాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాల సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -రేణిగుంట: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విరివిరిగా వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్న సందర్భంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం వుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దనున్న వేణుగోపాలపురంలో దోమలు ఎక్కువగా ఉన్న చోట లార్వా సర్వేను చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరువైజర్ కామరాజు, ఏఎన్ఎం లోహిత, శంషాబాద్ రుక్మిణి, ఆశాలత, స్థానికులకు అవగాహన కల్పించారు.

మధునాయుడు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే నాని

ప్రజాశక్తి -రామచంద్రాపురం (తిరుపతి రూరల్): రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యవర్గ సభ్యులు అలిమినేని మధు నాయుడు జన్మదిన వేడుకలను తన కార్యాలయంలో శనివారం టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి వినీల్ లు హాజరయ్యారు. కేక్ కట్ చేసి మధు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి అధికారంలోకి రావడానికి మధు నాయుడు కృషిని ఎమ్మెల్యే పులివర్తి నాని వివరించారు. అనంతరం పలువురు టిడిపి నాయకులు ఏ మధు నాయుడుని దుశ్శాలువతో సన్మా నిం చి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు వై శ్రీధర్, ఏ నాయుడు, జనార్దన్ చౌదరి, వెంకట ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, పల్లినేని సుబ్రమణ్యం నాయుడు పాల్గొన్నారు.

రామోజీరావుకు నివాళి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఈనాడు సంస్థలు, ప్రముఖ వ్యాపారవేత్త రామోజీ రావు మరణం బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రామోజీరావు మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.

రేణిగుంట : రేణిగుంట పట్టణం ఎన్టీఆర్ కూడలి వద్ద ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్, మీడియా దిగ్గజం రామోజీరావు చిత్రపటానికి టీడీపీ నేతలు శనివారం నివాళి అర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం రెడ్డి చిన్నారెడ్డి, మున్నిస్వామి నాయుడు, సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు జీకే మునీర్ పుష్పనాదం వెంకటేష్ చౌదరి, బలరాం నాయుడు, నాగేశ్వరావు, దినేష్ రవి , హరి, సంపత్, నవాబ్ పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: రామోజీరావు మృతి పట్ల మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ పగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో తనకు సుదీర్ఘ అనుబంధం వుందని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపు తున్నానని పేర్కొన్నారు.

పుత్తూరు టౌన్ : పుత్తూరు టిడిపి కార్యాలయ ఆవరణలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్ రామోజీరావు చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగలో

బుచ్చినాయుడు కండ్రిగ: బిఎన్ కండ్రిగ మండల కేంద్రంలో రామోజీరావు చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం సుధాకర్ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు

తిరుపతి సిటీ: రామోజీరావు మృతికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీకి కుమారుడు ఆరణి మధన్‌తో చేరుకుని రామోజీ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. రామోజీ రావు మృతి తెలుగు పత్రికా రంగానికి తీరని లోట ని ఆరణి శ్రీనివాసులు అన్నారు. సినిమా రంగంలోనూ రామోజీ రావు చెరగని ముద్ర వేశారని ఆయన అన్నారు. రామోజీరావు కుటుం బానికి ఆరణి శ్రీనివాసులు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావు మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టి మునిరత్నం, సీనియర్ పాత్రికేయులు డివిమునిరత్నం, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో

వెదురుకుప్పం: మండల కేంద్రంలో రామోజీరావు చిత్రపటానికి టిడిపి నేత, క్లస్టర్ ఇన్‌ఛార్జి మోహన్ మురళి శనివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోహన్ మురళి , రామకృష్ణారెడ్డి, పోటుగారి గంగయ్య, వెంకటరెడ్డి, వెంకటేష్, శివకుమార్, గాంధీ, చంద్రశేఖర్, కార్తీక్, చిరంజీవి, ఏకాంబరం, కుప్పయ్య నివాళులర్పించారు.

ఐరాల: రామోజీరావు మృతి తీవ్రంగా కలచివేసిందని పూతలపట్టు ఉమ్మడి ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాత్రికేయ రంగానికి జాతీయ స్థాయిలో ఎనలేని సేవలు రామోజీరావు అందించారని గుర్తు చేసుకున్నారు. రామోజీ రావు కుటుంబ సభ్యులకు మురళిమోహన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రామకుప్పం: స్థానిక టిడిపి కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి టిడిపి నేతలు, కార్యకర్తలు శనివారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆనందరెడ్డి, ఆంజనేయ రెడ్డి ,చలపతి, చిన్ని కృష్ణ ,రామ్మూర్తి, నందా రెడ్డి, సుబ్రి, రఫీ, విశ్వనాథ్, వెంకటాచలం, సతీష్, వెంకటరమణ, బాలు ,అవినాష్, మంజునాథ్, కేశవ రెడ్డి పాల్గొన్నారు.

పలమనేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

పలమనేరు: పత్రికా రంగంలో ఎనలేని కృషి చేసి తెలుగు పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్న నిత్య కృషీవలుడు రామోజీరావు అని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి అన్నారు. రామోజీరావు మరణ వార్త తెలుసుకున్న ఆయన శనివారం ఓ ప్రకటనలో తన సంతాపాన్ని తెలిపారు. రామోజీరావు మృతికి పలమనేరు విలేకరుల సంఘం సంతాపం తెలిపింది.

శుభాకాంక్షలు
పాఠశాలలు, కళాశాలలు పున:ప్రారంభ సందర్భంగా ఉపాధ్యాయ మిత్రులకు
శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు
శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి

శుభాకాంక్షలు
పాఠశాలలు, కళాశాలలు పున:ప్రారంభ సందర్భంగా ఉపాధ్యాయ మిత్రులకు
శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు
శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని

ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఎమ్మెల్యేని కలిసిన మల్లి కోటేశ్వరరావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరులో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్వగృహంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను పలువురు టిడిపి నాయకులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు నియోజక వర్గంలో టిడిపి ఘన విజయం సాధిం చడంతో చిల్లకూరులోని టిడిపి నేత నానాజీ నివాసంలో రెట్టపల్లి టిడిపి నాయకులు మన్నే సూర్యనారాయణ, మల్లి కోటేశ్వరరావు ఆధ్వర్యం లో శనివారం సంబరాలు నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు తానంకి నానాజీకి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్వగృహంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వలికల ప్రసాద్ రావు, సూళ్లూరు సాయి, సీత గిరిప్రసాద్, బాలిపాక మధు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు
పాఠశాలలు,
కళాశాలలు పున:ప్రారంభ
సందర్భంగా
ఉపాధ్యాయ మిత్రులకు
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు
శుభాకాంక్షలు
మీ
శ్రేయోభిలాషి

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
ఆదివారం 9
జూన్ 2024

నమ్మకం మూఢనమ్మకం

యుగంధర్, జన విజ్ఞాన వేదిక

ప్రశ్నించండి - ప్రగతి వైపు పయనించండి

ప్రజాశక్తి-గంగవరం: అది 9వ తరగతి గది. సైన్స్ మాస్టారు గ్రహణాల గురించి పాఠం చెబుతున్నాడు. "సూర్యునికి భూమికి మధ్య చంద్రుడు అడ్డం వచ్చినప్పుడు, సూర్యకాంతిని చంద్రుడు అడ్డుకోవడం వల్ల సూర్యగ్రహణం ఏర్పడుతుంది.. అలా కాకుండా చంద్రునికి, సూర్యునికి మధ్య భూమి వచ్చినప్పుడు భూమి నీడ చంద్రునిపై పడడం వల్ల చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. తరగతి గదిలోని రాము ఈ పాఠాన్ని బాగా అర్థం చేసుకున్నాడు. రాము ఎప్పుడూ పాఠాల్ని చాలా బాగా శ్రద్ధగా విని అర్థం చేసుకుంటూ ఉంటాడు.
రాము పాఠశాల నుంచి ఉత్సాహంగా ఇంటికి వెళ్ళాడు. యాదృచ్ఛికంగా ఆరోజు చంద్రగ్రహణం. రాము వాళ్ళమ్మ నీళ్లన్నీ పారపోస్తూ, పాత్రలు ఖాళీ చేస్తూ హడావిడి చేస్తుంటుంది. రాము "ఏంటమ్మా ఎందుకు ఇంత హడావిడి చేస్తున్నావు" అని అడిగాడు. ఈరోజు చంద్రగ్రహణం కదరా అందువల్ల ఇవన్నీ చేస్తున్నాను. చంద్రున్ని కేతువు మింగుతాడు కదా, అది అరిష్టం. అందుకే ఇల్లంతా శుభ్రం చేస్తున్నాను". అనింది. రాము: "అమ్మ అదంతా వట్టిది. మా సార్ చెప్పాడు. భూమి నీడ చంద్రునిపై పడి చంద్రగ్రహణం ఏర్పడుతుంది. అంతేగాని కేతువు మింగడు" అని చెప్పాడు.
రాము వాళ్ళమ్మ రాముని చెంపపై ఫట్టుమని కొట్టి "రేయ్ అదంతా తప్పు. చంద్రున్ని కేతువు మిగతాడు కాబట్టే గ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పింది. తర్వాత రోజు తరగతిలో సైన్స్ టీచరు, రివిజన్ చేస్తూ చంద్రగ్రహణం ఎలా ఏర్పడుతుంది అని రామూని అడిగాడు. రాము వాళ్ళ అమ్మ చెప్పింది గుర్తు చేసుకుంటూ "చంద్రున్ని కేతువు మింగుతాడు సార్.. అందుకే గ్రహణం ఏర్పడుతుంది" అన్నాడు. మాస్టారు ఇంకోక చెంపపై కొట్టి, "అది తప్పురా భూమి నీడ పడుతుంది అప్పుడే చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. రాము రెండు చెంపలు తడుముకుంటూ ఆలోచనలో పడ్డాడు.
వారం తర్వాత ఎంఈవో ఇన్స్పెక్షన్‌కి వచ్చినప్పుడు తరగతిలో ఇదే ప్రశ్న అడిగారు. రాము పైకిలేచి రెండు బుగ్గలు తడుముకుంటూ "సార్ ఇంట్లో అయితే చంద్రున్ని కేతువు మింగుతాడు సార్.. అదే స్కూల్లో అయితే చంద్రుడిపై భూమి నీడ పడుతుంది సార్. అప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. ఎంఈఓ తెల్లబోయాడు.
ఇప్పుడు చెప్పండి ఏది నిజం? ఏది మూఢనమ్మకం?. భూమి చంద్రునికి అడ్డొస్తుందని ఎన్నో ప్రయోగాలు చేసి, టెలిస్కోప్ నుంచి చూసి గెలీలియోనుండి అందరూ కూడా చెప్పి దాన్ని రుజువు పరిచారు. మీరు కూడా సోలార్ ఫిల్టర్‌తో గ్రహణం రోజున చూసే ఉంటారు. అదే కేతువు మింగుతుంది అని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు, రుజువులు లేవు. ఊహించి రాసిన పురాణాల్లో, కథల్లో ఉన్నవి నిజం కాదు. దేనికి ఆధారాలు, రుజువులు ఉన్నాయో అదే నిజము. ఆధారాలు, రుజువులు లేకపోతే అది మూడు నమ్మకం అన్నమాట.

దాదాపు 2500 సంవత్సరాల క్రితమే గౌతమ బుద్ధుడు ఈ క్రింది విషయాల్ని తెలియజేశారు.

1. ఏదైనా విషయాన్ని నీవు విన్న వెంటనే నమ్మొద్దు.
2. ఏదైనా విషయాన్ని చాలామంది మాట్లాడారు, ప్రచారం చేశారు, కనుక నీవు నమ్మాలని అనుకోవద్దు.
3. ఏ విషయం అయినా పెద్దవాళ్ళు చెప్పారు, గురువుగారు చెప్పారు కదా, అని నువ్వు నమ్మవలసిన పనిలేదు.
4. ఏ విషయం అయినా తరతరాలుగా, సంప్రదాయంగా వస్తుంది కనుక దాన్ని నమ్మాలి అని అనుకోవద్దు. ఏ విషయం అయినా సరే పరిశీలించి, వివరాలు తెలుసుకుని, విచక్షణతో నీవు తర్కించుకుని "నిజానికి దగ్గరగా ఉంది. ఆ నిజం చాలా మందికి మంచి చేకూరుస్తుంది, అని భావిస్తే ఆ విషయాన్ని నమ్మొచ్చు" అని బుద్ధుడు పేర్కొన్నాడు. ఇలా తర్కించాలంటే మొట్టమొదట ప్రశ్నించడం నేర్చుకోవాలి. ఎప్పుడు? ఏమిటి? ఎందుకు? ఎలా? అని ప్రశ్నించాలి. అప్పుడే మనం ఏది నమ్మకమో, ఏది మూఢనమ్మకమో తెలుసుకోవచ్చు.

తెలియని విషయాన్ని తెలుసుకోవాలన్న తపన మనిషిని యొక్క సర్వోత్తమమైన ఆశ. ఓ పిల్లవాడు మాటలు నేర్చుకుంటూనే.. ఇది ఏమిటి? అదేమిటి? అని ప్రశ్నించడం మొదలుపెడతాడు. పెరిగే కొద్ది ఈ ప్రశ్నలు కూడా పెరుగుతూ పోతాయి. ఆ ప్రశ్నలు.. పాఠశాలల్లో, కాలేజీలో, పని ప్రదేశంలో.. ఇది ఇలా ఎందుకు ఉంది? అది అలా ఎందుకు ఉంది? అని ప్రతి అంశాన్ని ప్రశ్నిస్తూ తరచి తరచి చూస్తూ పయనిస్తాడు. ఇలా ఈ ప్రశ్నల పరంపర.. వాటి జవాబులే ఈనాటి అనంతమైన ఆధునిక సైన్సు అభివృద్ధికి మూలం.

భూమి బల్లపరుపుగా ఉందని, చాపలాగా ఉందని ఎన్నో పురాణాల్లో, ఎన్నో దేశాలలో అమలులో ఉంది. భూమి చుట్టూ సూర్య తిరగడం లేదని, అది తప్పని, సూర్యుని చుట్టూ భూమి తిరుగుతోందని చెప్పిందానికి బ్రూనోని సజీవ దశం చేసేసింది ఈ సమాజం. కానీ ఇప్పుడు మనకు తెలుసు భూమి గోళాకారంగా ఉందని, సూర్యుడు చుట్టూ భూమి తిరుగుతోందని ఎన్నో రుజువులు కూడా ఉన్నాయి.

కుటుంబాలలో చిన్ననాటి నుండి పురాణాలు, అశాస్త్రీయ భావనలు తమకు తెలియకుండానే పెంచి పోషిస్తూ ఒక తరం నుండి మరొక తరానికి నోటి మాట ద్వారా బట్వాడా అవుతూ ఉంది. వర్షము రావాలంటే అడవులు, చెట్లెంత అవసరమో మీకు తెలుసు. కానీ వర్షం ఇంకెవరి వలననో పడుతుంది అని చెప్తే అది మూఢనమ్మకమే కదా. మెరుపు ఎలా ఏర్పడుతుంది మేఘాలలో విద్యుత్తు ఉద్గారం జరిగినప్పుడు ఏర్పడుతుంది. మరి అలాకాకుండా ఇంకేదో కారణం చెబితే అది మూఢ నమ్మకమే కదా. మీద ఇప్పటికే తెలిసే ఉంటుంది. ఏవి నమ్మకాలో ఏవి మూఢనమ్మకాలో..

శాస్త్రీయ భావనతో విషయాలను అర్థం చేసుకోవడాన్ని "శాస్త్రీయ దృక్పథం" (scientific temper) అంటారు. ఈ పదాన్ని నెహ్రూ గారు తన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అన్న పుస్తకంలో వాడారు. ఇదే విషయాన్ని మన రాజ్యాంగంలో ఆర్టికల్ 51A(h)లో పొందుపరిచారు." ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, తద్వారా మానవతా వాదాన్ని, నూతన విషయాల పట్ల జిజ్ఞాసను, సంస్కరణల పట్ల ఆసక్తిని అభివృద్ధి చేయాలి" అని పేర్కొన్నారు. పిల్లలు అందుకే ప్రశ్నించడానికి వెనుకాడకండి. "ప్రశ్నే ప్రగతికి మూలం". ప్రశ్న లేనిదే అభివృద్ధి లేదు. ప్రశ్నించకుండా పోతే మనుగడ ముందుకు సాగదు. అందుకే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలలో ప్రశ్నించే గుణాన్ని అభివృద్ధి చేయాలి. ప్రశ్నించే వాళ్ళని ఉత్సాహపరచాలి. మరిన్ని ప్రశ్నలు వేసేటట్టుగా తయారు చేయాలి. ప్రశ్నించే వాళ్ళని ఎగతాళి చేయకూడదు, కించపరచకూడదు. వాళ్ళని చిన్నచూపు చూసి వాళ్ళ తృష్ణను చిదిమి వేయకూడదు. ప్రశ్నలు అడగమని ప్రోత్సహించాలి. సొంత సమాధానాలను వెతకమని ఉత్సాహపరచాలి. టీవీలను, వీడియో గేమ్లను పక్కనపెట్టి శాస్త్రీయ కార్యక్రమాల పట్ల ప్రోత్సాహం, ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లలు పెరిగి పెద్దయిన తర్వాత సైన్స్‌ను ముఖ్య అంశంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకోవడం ప్రోత్సహించాలి. సైన్స్‌లో ఉన్నత చదువులు చదివితే సమాజం పట్ల అవగాహన పెంచడానికి ఆస్కారం ఏర్పడుతుంది. మూఢనమ్మకాలు తగ్గడానికి అవకాశం ఉంటుంది. సైన్సు ఎంతో అభివృద్ధి చెందిన ఈ రోజులలో సైన్స్ ప్రసార సాధనాలను వాడుకుంటూ అశాస్త్రీ భావనలను, మూఢనమ్మకాలను.. టీవీలలో, సోషల్ మీడియాలో, వాట్సాప్‌లో, యూట్యూబ్‌లో ప్రచారాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మీరు జాగ్రత్తగా ఆ అంశాలను గమనించి గుడ్డిగా నమ్మకండి కరోనా వల్ల ప్రపంచమంతా అతలాకుతలమైనప్పుడు, ఎలాంటి నమ్మకాలు, మూఢనమ్మకాలు ప్రజల్ని కాపాడలేదు, సైన్స్ వల్ల కనిపెట్టిన టీకాలు మాత్రమే ప్రజల్ని కాపాడాయి.

ఆధునిక సైన్స్ సమాజాన్ని నిర్మించడంలో మీరు మాత్రమే ముఖ్యమైన పాత్ర నిర్వహించగలరు. ఎందుకంటే మీరు మాత్రమే ఆలోచించగలరు, మీరు మాత్రమే ప్రశ్నించగలరు, మీరు మాత్రమే ఎలాంటి ముద్రలు, అపోహలు లేకుండా అందరిని సమానంగా చూడగలరు. మీ ప్రశ్నల ద్వారా.. భవిష్యత్తులో మూఢనమ్మకాల రహిత సమాజంలో ఈ దేశం మేల్కోనాలని.. అందుకు మీరందరూ ప్రయత్నించాలని కోరుకుంటున్నాను.

నాణ్యమైన విద్యకు కేరాఫ్ శ్రీ సాయి మేధా

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: మనిషి జీవితానికి, జీవనానికి మనుగడకు విజ్ఞానం అవసరం. ఆవిజ్ఞానానికి మూలం మంచి విలువలతో కూడిన నాణ్యమైన విద్య. అటువంటి నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్ గా ఉంది శ్రీ సాయి మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్. పలమనేరులోని రంగాపురం డాక్టర్ జయభారతమ్మ హౌస్‌కు ఎదురుగా ఉన్న సాయిమేధా స్కూల్ ప్రభుత్వ గుర్తింపు పొంది పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తోంది. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ వారు ప్రగతిపథంలో నడిచేలా ఇక్కడి ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. సాయిమేధలో విద్యార్థులకు విద్యతోపాటు వ్యవసాయం, మూఢనమ్మకాలను నమ్మకుండా విజ్ఞానంపై నడుపూ భావితరాల పౌరులుగా విద్యార్థులు తీర్చిదిద్దం ఇక్కడి ప్రత్యేకత అని ప్రధానోపాధ్యాయులు కె. కళ్యాణి, కరస్పాండెంట్ కె.గిరిధర్ మూర్తి పేర్కొన్నారు.

కూటమి గెలుపు.. ఏపీ ప్రగతికి మలుపు

- చంద్రబాబుతోనే నవ్యాంధ్ర సాధ్యం
- ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎన్డీఏ కూటమి గెలుపు.. ఆంధ్రప్రదేశ్‌కు మలుపు అని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఢిల్లీలో జరిగిన పార్లమెంటరీ సమావేశ అనంతరం టిడిపి అధినేత, ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి పార్లమెంట్ సభ్యులతో కలిసి దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దార్శనికత ఆంధ్రప్రదేశ్‌కు అవసరమన్నారు. ఇది గుర్తించిన ఏపీ ప్రజలు, 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరమైన గుర్తించి, ఆయనకు అధికార పీఠాన్ని కట్టబెట్టారని తెలిపారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ పురోభివద్ధి వైపు పయనించనుందని ఆయన తెలిపారు.

విలువలతో కూడిన విద్య

హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కే సొంతం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యావ్యవస్థలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధన అందిస్తూ విద్యార్థుల భవిషత్‌కు బాటలు వేస్తున్న విద్యా సంస్థగా హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం దినదినాభివృద్ధి చెందుతోంది. చదువుతో పాటుగా క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు రాణించేలా పాఠశాల కరెస్పాండెంట్ భాస్కర్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. నగరంలోని రామ్‌నగర్ కాలనీ శ్రీ కృష్ణదేవరాయల స్ట్రీట్‌లో ఉన్న హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరెస్పాండెంట్‌గా భాస్కర్ బాధ్యతలు స్వీకరించిన తరువాత చిత్తూరు నగరంతో పాటు యాదమరి ఇతర ప్రాంతాల్లో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించారు. ప్రస్తుతం యాదమరి, గుడిపాల ప్రాంతాలకు హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల బస్సులు నడుస్తున్నాయి. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో తక్కువ ఫీజులతో విద్యాబోధన చేస్తుండటంతో చిత్తూరు నగరంతో పాటు చిత్తూరు రూరల్, యాదమరి, గుడిపాల ప్రాంతాల నుంచి ఈ పాఠశాల్లో విద్యార్థులు చేరుతున్నారు. కరెస్పాండెట్ బాగా చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు చదువుల్లో రాణిస్తున్న కొందరు పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉచితంగా చదువు చెబుతూ ప్రోత్సహిస్తున్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో యోగా, కరాటేలో శిక్షణ అందించారు. గతేడి బెంగుళూరులో నిర్వహించిన క్రీడాపోటీల్లో హార్వర్డ్ ఇంగ్లీస్ మీడియం స్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో రాణించి గోల్డ్, సిల్వర్ పథకాలను సాధించారు.

అతిసమీపంలోకి పాఠశాల మార్పు

శ్రీకృష్ణదేవరాయల స్ట్రీట్‌లో నడుపుతున్న హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను అతిసమీపం (అరకిలోమీటర్)లో విశాలమైన క్రీడామైదనం, ఆధునిక తరగతి గదులతో ఆహ్లాదకరమైన వాతారణంలోకి 2024 విద్యా సంవత్సరం మార్చబడింది. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేలా అనుభవం కలిగిన ఉపాధ్యాయులను నియమించారు. తక్కువ ఫీజులతో విలువలతో కూడి విద్యను అందిస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో తమ పిల్లన్ని చేర్చేందుకు ఆసక్తి చూపుతన్నారు. తెలుగు సాంప్రదాయ పండుగలను పాఠశాల అవరణంలో ఘనంగా నిర్వహిస్తూ విద్యార్థులు తెలుగు సాంప్రదాయ పండుగల విశిష్టతను తెలియజేయడంతో పాటు దేశ భక్తిని పెంపొందిస్తున్నారు. ఈ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధిస్తున్నారు. తక్కువ ఫీజులతో విశాలమైన తరగతి గదులు, క్రీడామైదానం, ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్న ఈ పాఠశాల్లో తమ పిల్లలన్ని చేర్చేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి రెట్టించిన ఉత్సహంతో నూతన భవనంలో విద్యార్థుల భవిషత్‌కు చక్కటి భాటలు వేసేలా విద్యబోధన చేయనున్నట్లు పాఠశాల కరెస్పాండెంట్ భాస్కర్ తెలిపారు.

మాతమ్మ ఆలయానికి రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెంకు చెందిన తెలుగు మహిళ మునిరాజేశ్వరి అలియాస్ చిట్టెమ్మ శనివారం మాతమ్మ ఆలయానికి రూ.50వేలు విరాళంగా అందించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఈ విరాళం స్వీకరించారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు ఈ విరాళం అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆమె మాతమ్మ ఆలయంలో పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు చిట్టెమ్మకు సన్మానం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ట్యాంకు నిర్మించారు.. సరఫరా మరిచారు..!

ప్రజాశక్తి - సోమల: మండలంలోని నెల్లిమంద పంచాయతీ గొల్లపల్లి పంచాయతీలో అధికారులు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం పూర్తి చేశారు. బోరు, పైప్‌లైన్ ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా 80ఇళ్లు ఉన్న ఆ గ్రామస్తులు ఇబ్బందులెదుర్కొంటున్నారు. గ్రామంలో వున్న పురాతన ట్యాంక్ ద్వారా ప్రస్తుతానికి గ్రామస్తులకు నీటి సరఫరా చేస్తున్నా ఆ ట్యాంక్ పగుళ్ల లీకేజీ కారణంగా నీరు అంతా వృథా అవుతోంది. అంతేకాకుండా ట్యాంక్ శుభ్రపరచడానికి ఎలాంటి మెటికలు లేకపోవడంతో శుభ్రపరచకుండానే నీటిని నింపి ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. దీంతో ప్రజలకు అవసరమైన మేర నీటి సరఫరా అందే పరిస్థితి లేకుండా పోయింది. ఇకనైనా అధికారులు స్పందించి ఓవర్ హెడ్ ట్యాంకును అందుబాటులోకి తీసుకొచ్చి తద్వారా నీటి సరఫరా చేయాలని కోరుతున్నారు.

రామోజీరావుకు పాత్రికేయుల సంతాపం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఈనాడు సంస్థల అధినేత, అక్షర యోధులు చెరుకూరి రామోజీరావు మృతికి శనివారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయలు మాట్లాడుతూ.. బహుముఖ ప్రజ్ఞ.. కఠోర సాధన.. ఇవే రామోజీ అస్త్రాలు అన్నారు. నలుగురు నడిచిన బాట కాదు.. కొత్త దారులు సృష్టించడం ఆయన నైజం అన్నారు. లక్ష్య సాధనకు దశాబ్దాలపాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడని కొనియాడారు. రైతుబిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించారన్నారు. మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన అక్షర యోధుడు రామోజీ రావు అన్నారు. ఆయన లేని లోటు మీడియా రంగానికి తీరని లోటన్నారు. పనిలోనే విశ్రాంతి అనేది ఆయన ప్రాథమిక సూత్రం అన్నారు. చివరి క్షణం వరకు పనిలోనే విశ్రాంతి సిద్ధాంతాన్ని పాటించిన ఆధునిక భగీరథుడు అని కొనియాడారు. రామోజీరావు మీడియానే కాకుండా చిత్ర పరిశ్రమలో సైతం తనదైన ముద్ర వేసి తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆఖరి క్షణం వరకూ రామోజీరావు ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించారన్నారు. రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పాత్రికేయులు కోరుకున్నారు.

టీడీపీ నేతల నివాళి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు రంగినేని చెంచయ్యనాయుడు, దశరథాచారి, కంఠా రమేష్, రామచంద్రయ్య, నెమళ్లూరు బుజ్జి, జలానీ, దారా పాండు, వెంకటేశ్వరచౌదరి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే నా కుటుంబం: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే నానిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): టిడిపి కార్యకర్తలే తన కుటుంబ సభ్యులని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనానంతరం ఎమ్మెల్యే హోదాలో మొదటి సారి చంద్రగిరిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. టిడిపి విజయం కోసం అహర్నిశలు శ్రమించి ప్రమాదంలో అసువులు బాసిన సీనియర్ నాయకుడు, టిడిపి నేతలు గంగపల్లి భాస్కర్, దర్శకుడు భాను ప్రకాష్ రెడ్డి (బన్నీ) చిత్ర పటాలకు నివాళులర్పించారు. వారి కృషిని స్మరించు కున్నారు. అనంతరం గంటకు పైగా కార్యకర్తలతో ముచ్చటించారు. కార్యకర్తల కృషి ఫలితంగానే రికార్డు మెజార్టీ సాధ్యమైందని స్పష్టం చేశారు. ఇచ్చిన మాటకు కట్టు బడి ఉన్నానని, ఆరోగ్యం కుదుట పడగానే నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ గౌస్ బాషా, హేమాంబరధర రావు, రమేష్ రెడ్డి, ధనంజయ రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటాం: బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజల రుణం అభివృద్ధి చేసి తీర్చుకుంటామని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన అక్షరాలతో యావత్ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రపంచానికి తెలిపిన గొప్ప వ్యక్తి రామోజీరావు అన్నారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. తిరుపతిలో అభివృద్ధి మాటున జరిగిన అవినీతి స్కాంలను త్వరలో విచారించి బుట్ట బయలు చేస్తామని, ఇందుకు కారకులైన వారిని చట్టపరమైన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామన్నారు. ప్రజాసేవకే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ దోచుకుని దాచుకున్న వారి పేర్లను లోకేష్ తన రెడ్ బుక్ లో రాసుకు న్నారని, వారు చట్టపరంగా, న్యాయపరంగా తగిన శిక్షలు అనుభవించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రఫీ హిందుస్తానీ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, సలీం, చిన్నారాయల్, విజయలక్ష్మి, పీవీ లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాతీర్పును స్వాగతిస్తాం: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సార్వత్రిక ఎన్నికలలో ప్రజా తీర్పును స్వాగతిస్తున్నామని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. శనివారం సనత్ నగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికల ఫలితాలు బాధను కలిగించినా ప్రజా తీర్పును స్వాగతిస్తామన్నారు. సుదీర్ఘ రాజకీయాలలో ఉంటూ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, వైసీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. ఇకపై కూడా నియోజక వర్గంలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైసీపీ కార్యకర్తల జోలికొస్తే మౌనంగా ఉండబోమన్నారు. న్యాయమైన పోరోటాలు సాగిస్తా మన్నారు. అవసరమైతే కోర్టులను కూడా ఆశ్రయిస్తామన్నారు. తిప్పవర ప్పాడులో ట్రీ కటింగ్ టెండర్ ప్రక్రియతోనే నిర్వహించారన్నారు. అధికారంలో ఉన్నామని అబద్దాలను నిజం చేయాలని ప్రయత్నించడం సరికాదన్నారు. హుందాగా వ్యవహ రించాలని హితవు పలికారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా పనిచేసుకు వెళ్లడమే తన అభిమతమన్నారు. ప్రతి పక్షంలో తనకు కొత్తేమీ కాదన్నారు. రాష్ట్ర మంతా ప్రజలు మార్పును కోరుకున్నారని, స్వాగతిస్తున్నామన్నారు. ఎవరూ అధైర్య పడొద్దన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన వాతావరణం కనిపిస్తోందన్నారు. అధికారాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం చేస్తే పోరాడుతామన్నారు. ఎన్నికలలో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు, 80 వేల పై చిలుకు ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తి గెలుపు సంతృప్తినిచ్చిందన్నారు.

బొజ్జల బృందమ్మకు సన్మానం

బృందమ్మను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులుగా విజయం సాధించిన బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మను శనివా రం ఊరందూరులో కంఠా సుబ్రమణ్యం మర్యాద పూర్వ కంగా కలిసి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో అందరూ స్వచ్ఛందంగా అహర్నిశలు కష్టపడి అఖండ మెజారిటీతో సుధీర్ బాబుని గెలిపించారన్నారు. శ్రీకాళహస్తి ప్రజల కష్టాలు తీరుస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమణగారి అనిల్ బాబు, మొద్దు హేమ కుమార్, తిరుమలశెట్టి కిరణ్ కుమార్, యుగంధర్, రవి పాల్గొన్నారు.

గ్రామాల్లో దోమలు లేకుండా జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : గ్రామాల్లో దోమలు లేకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులు పేర్కొన్నారు. స్థానిక నందిమంగళ గ్రామంలో రెండు రోజుల క్రితం ప్రజలు వాంతులు, విరోచనాలు బాధపడుతున్నారని, గ్రామాల్లో పారిశుధ్యం లోపం, తినే ఆహారాల్లో కలుషితమే దీనికి కారణమని ఇలాంటి ప్రమాదం ఎదురయ్యే అవకాశం ఉంటుందని వైద్య, ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు. శనివారం వారు మండలంలోని బాధిత ప్రాంతాల్లో పర్యటించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖాధికారులు మాట్లాడుతూ నీటి కాలుష్యం వల్ల విరోచలు వచ్చే ప్రమాదం వుందని హెచ్చరించారు. తాగు నీటిలో మురుగు నీటి ప్రభావం వల్ల ఇలాంటి వచ్చే ప్రమాదం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అందుకోసం

పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

గ్రామాల్లోనూ పారిశుధ్యం లోపం లేకుండా ఇంటి చుట్టుపక్కల నీటిని నిల్వ చేయకుండా, దోమలు చేరకుండా వుండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ వెంకటేష్, నందిమంగళం గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి..

ఏపీ కేబుల్ ఆపరేటర్స్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ మధు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా కేబుల్ ఆపరేటర్లు ఎదుర్కొం టున్న సమస్యలను నూతన కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ కేబుల్ ఆపరేటర్స్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ మధు విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేక రులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కేబుల్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించినా పట్టించుకోలేదని, అంతటితో ఆగకుండా అధికారులు అధికార పార్టీ నాయకుల అండదం డలతో కేబుల్ ఆపరేటర్లపై ఇష్టానుసారంగా వ్యవహరించి ఆర్థికంగా నష్టపరిచారన్నారు. ప్రజలకు వినోదాన్ని అందించే క్రమంలో విద్యుత్ పోల్స్‌పై అమర్చే కేబుల్ లైన్ లను సరిచేసే గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై చని పోయిన సందర్భాలు ఉన్నాయ న్నారు. కేబుల్ ఆపరేటర్ల ను అసంఘటిత కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. తక్కువ ధరకే ప్రజలకు వినోదాన్ని

మాట్లాడుతున్న కేబుల్ ఆపరేటర్స్ జెఎసి నాయకులు

అందించడా నికి 2014లో నారా చంద్రబాబు నాయుడు ఏపీ ఫైబర్ నెట్ ను అందుబాటులోకి తీసు కొచ్చారని దాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేసిందన్నారు. కేబుల్ ఆపరేటర్లను ఇబ్బందు లకు గురిచేసిన అధికారులపై నూతన కూటమి ప్రభు త్వం విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ కేబుల్ ఆపరేటర్ల జేఏసీ ఛైర్మన్, మిరియాల శ్రీరామ్, బసవయ్య, రంగారెడ్డి, రమణ, దుర్గాప్రసాద్, సూర్య ప్రకాష్, బాబు, శంకర్, ఆనంద్, లోకేష్, జగదీష్ పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని)ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డిలు శనివారం చంద్రగిరిలోని శ్రీనివాస మంగాపురంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామిని దర్శించు కుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ వెంకట్ స్వామి, ఆర్జిత సేవా ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ అర్చకులు, అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. టిడిపి పాలనలో అభివృద్ధి పథంలో సాగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో హేమాంబరధరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా, మాజీ జెడ్పిటిసి వి రమేష్ రెడ్డి, సకూరి ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

రవిరాజుకి ఘన సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ రవిరాజుకు శనివారం ఘన సన్మానం చేశారు. శనివారం నిర్వహించిన పుత్తూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ ఏ విశ్రాంత ఉద్యోగి జబ్బు చేసినప్పుడు తనను సంప్రదిస్తే వైద్య ఖర్చులలో 50 శాతం రాయతీ ఇస్తామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు టిబి, లెప్రసీ వంటి రోగులకే గాక ఆంత్రాక్స్, ప్రమాదకర మైన కరోనా వ్యాధులు ప్రబలి నప్పుడు సమాజాన్ని ఎంతో ధైర్యంగా డాక్టర్ రవిరాజు చైతన్య పరిచారని సభాధ్యక్షులు భాస్కర్ రాజు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ రవిరాజును మిత్రులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు, ధ్యాన పిరమిడ్ సభ్యులు


డాక్టర్ రవిరాజును సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ఘనంగా సన్మానించారు. చిరంజీవి సాయి దిలీప్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు శకుంతల, రవికుమార్ 25 మంది వృద్ధులకు చీరలు వితరణ చేశారు. వృద్ధులకు, విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులకు భోజన వసతి కల్పించారు. ఈ సమావేశంలో కుప్పయ్య, రామలింగం, యుగంధర్‌రాజు, కృపావరమ్మ, రామలింగం, బాలసుబ్రహ్మణ్యం, మురళీ, అరుణాచలం పాల్గొన్నారు.

డిసిసిబి డైరెక్టర్ పదవికి రాజీనామా

నాగ సుబ్రహ్మణ్యం రెడ్డి

ప్రజాశక్తి -రేణిగుంట : రేణిగుంట మండలంలోని తూకివాకం మాజీ ఎంపిటిసి నాగ సుబ్రహ్మణ్యం రెడ్డి డిసిసిబి డైరెక్టర్ పదవికి శనివారం రాజీనామా చేశారు. ఆయన వ్యక్తి గత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించాలని కో-ఆపరేటివ్ కమిషనర్‌కు తెలిపారు. తన రాజీనామా లేఖను కో-ఆపరేటివ్ కమిషనర్‌కు పంపానని పేర్కొన్నారు.

ఆరణికి మంత్రి వర్గంలో చోటు కల్పించాలి: ఆర్కాట్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): బలిజ సామాజిక వర్గం నుండి రాయలసీమలోని అత్యధిక మెజారిటీ సాధించిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని బలిజ సేన నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ కూటమి అధినాయకులకు విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ కూటమి ఏర్పాటులో పవన్ కళ్యాణ్ కీలకంగా వ్యవహరించడం వల్ల నేడు ఇంతటి ఘన విజయం సాధించారన్నారు. రాబోవు రోజుల్లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభివృద్ధికి నిర్వచనంగా ఉంటారన్నారు. ఆరణి గెలుపు కాపు బలిజల్లో నూతన ఉత్తేజాన్ని కలిగించిందన్నారు. బలిజల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బలిజ సేన నాయకులు బెల్లంకొండ సురేష్, భాస్కర్, సురేష్, గుంటూరు గోపీనాథ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెలుగుయువత నాయకులు

వైసీపీ బుద్ధి మారలేదు: రవి నాయుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వైసిపిని ప్రజలు తిరస్కరించినా వారి బుద్ధి మాత్రం ఏ మాత్రం మారలేదని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీలు అత్యధిక మెజారిటీతో గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా వైసిపి వర్గాలపై దాడులు చేస్తున్నారనడంలో ఎంత మాత్రమూ నిజం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని దాడులు చేస్తూ తమ పార్టీపై బురద జల్లాలని చూడడం దారుణమన్నారు. టిడిపి క్రమశిక్షణ గలిగిన కార్యకర్తలుగా నడుచుకుంటున్నామని, ప్రజలు ఛీదరించుకున్నా వారిపై దాడులకు తెగబడే గుణం తమకు లేదన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం ఛారిటీస్ వృద్ధాశ్రమంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. దాత మెడనూరు సురేష్ రెడ్డి , శాంతి దంపతు ఆర్థిక సాయంతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదలకు సేవా చేయడం లోనే సంతృప్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు , రాధయ్య, రాము, కే.అర్. ఎం, శ్రీను , నాగరాజు, కృష్ణా రెడ్డి , నిర్వాహకులు కళ్యాణి పాల్గొన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డిని ప్రాసిక్యూట్ చేయాలి

ఆత్మీయ సన్మానంలో ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: రాష్ట్రంలో ఖనిజం, ఇసుక, గ్రావెల్ వంటి సహజ వనరులను విచ్చలవిడిగా కొల్లగొట్టి కోట్లు దోచేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ప్రాసిక్యూట్ చేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా కొత్తగా ఎన్నికైన కోనేటి ఆదిమూలం తొలిసారి శనివారం పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు మండలాలకు రావడంతో పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. శనివారం ఉదయం పిచ్చాటూరు పార్టీ కార్యాలయంలో టిడిపి మాజీ ఏఎంసీ ఛైర్మన్, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఇలంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి కార్యకర్తల ఆత్మీయ సన్మానంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా కోట్లు దండుకున్న దొంగలు కొందరు విదేశాలకు పారిపోకుండా చూడాల్సి ఉందన్నారు. ఈ విషయాలు తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ తా నన్నారు. ఇసుక ఖనిజ సంపద దోపిడిని తాను ప్రశ్నిం చినందుకే అసెంబ్లీ సీటు దక్కకుండా పెద్దిరెడ్డి అడ్డుపడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయినా చంద్రబాబు నాయుడు తనను అక్కున చేర్చుకుని సత్యవేడు శాసనసభ స్థానానికి పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. తనను ఓడించాలన్న దుర్బుద్ధితో పెద్దిరెడ్డి కొందరిని ఎన్నికల బరిలోకి దించి పోటీ చేయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అభివృద్ధికి పార్టీ కార్యకర్తలు నాయకులందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. సత్యవేడులో వర్గ విభేదాలు ఎక్కడ కూడా తలెత్తకుండా సమస్యలపైన సమిష్టిగా నిర్ణయం తీసుకో వాలన్నారు. తాను ఇక ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన నేరుగా తనకు ఫోన్ చేస్తే స్పందిస్తానన్నారు. ఈ నేపథ్యంలో తన విజయానికి కృషి చేసిన పార్టీ శ్రేణులకు,ప్రజలకు

ఎమ్మెల్యే ఆదిమూలంను సన్మానిస్తున్న టిడిపి కార్యకర్తలు

పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను టిడిపి నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఏఎంసి ఛైర్మన్, క్లస్టర్ ఇన్‌ఛార్జి డి. ఇలంగోవన్ రెడ్డి, పద్మనాభం రాజు సతీష్ నాయుడు, పద్దు రాజు ,అరుల్ ప్రకాష్, నాగరాజు, రవి, జయ చంద్ర నాయుడు వాసు చిన్నా, ఢిల్లీ బాబు, మనిగండ, శరవణ, బాలకృష్ణ, బిజెపి, జనసేన, టిడిపి కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అడుగడుగులోనూ ఆయుష్షు

- ఆరోగ్యానికి వాకింగ్ మంచిదే
- మారుతున్న జీవన శైలితో నడకకు పెరుగుతున్న ప్రాధాన్యం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఆరోగ్యమే మహాభాగ్యం అన్నట్లుగా కార్వేటినగరం ప్రజలు ప్రత్యాన్యాయ వైద్యంగా వ్యాయామాన్ని ఆశ్రయిస్తున్నారనడంలో అతిశయోక్తి కాదేమో మారుతున్న జీవన శైలిలో ఆరోగ్యం కోసం వాకింగ్ (నడక) ఎంచుకున్నారనడంలో అతిశయోక్తికాదేమో. ఆరోగ్యమే మహా భాగ్యం అనే పెద్దల మాటను నేడు నగరం ప్రజలు అక్షర సత్యంగా పాటిస్తున్నారు. రోజుకు ఒక గంట వ్యాయమం చేయడం ద్వారా శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆలోచనా సామార్థ్యం పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని నమ్మిన ఆరోగ్యాభిలాషులు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఉదయం, సాయంత్రం వేళల్లో వీలైతే వ్యాయామ శ్యాలలకు వెళ్లడం, యోగా, సైక్లింగ్కు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనితో నగరంలోని స్కంద పుష్కరిణీ, కళాశాల క్రీడామైదానం, వేణుగోపాలస్వామి ఆలయ మాడవీధులు, జిమ్ములు ఉదయం సాయంత్రం వేళల్లో కిట, కిటకిలాడుతున్నాయి. వాకింగ్ చేసేందుకు వృద్ధులు, యువతీ, యువకులు సైతం పలు ప్రధాన ప్రాంతాల్లో వ్యాయమం చేస్తున్నారు. గతంలోపొలిస్తే ప్రస్తుతం వాకింగ్ చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని వ్యాయామ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. గతంలో రోజుకు 50 మంది నుంచి 70 వరకూ వాకింగ్ చేసేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 130 నుంచి 180 వరకూ పెరిగిందని పేర్కొంటున్నారు. రోజుకు ఒక గంట వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆలోచనా సామర్థ్యం పెరుగుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు.

అధిక బరువును తగ్గించుకునేందుకు..

ప్రస్తుతం జీవన విధానంలో వచ్చిన మార్పుల కారణంగా జనాభాలో అధిక శాతం మంది ఊబకాయంతో బాదపడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, యువతీ, యువకులు అధిక బరువు కారణంగా చిన్న వయస్సులోనే వ్యాధుల బారిన పడుతున్నారు. ఫాస్టుఫుడ్స్, పిజ్జాలు, బర్గర్లు వంటి జంక్ ఫుడ్స్ను అధికంగా తీసుకోవడం వల్ల ఈ సమస్య వస్తుందని పేర్కొంటున్నారు. అధిక బరువుతో బాధపడుతున్న వారు వాకింగ్ ట్రాక్లలో పరుగులు తీస్తుండగా మరికొందరు యోగా సెంటర్లను ఆశ్రయిస్తున్నారు.

ఆరోగ్య ప్రయోజనాలు ఇవీ..

ప్రతి రోజూ నడకతో బీపీ, షుగర్లను అదుపులో ఉంచుకోవచ్చు. గుండె జబ్బులు, కొలస్ట్రాల్, కీళు ,, మోకాళ్ల నొప్పులు, ఆందోళన, మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చు. శారీరక శ్రమతో చిన్నారులను ఆడించడం ద్వారా వారిలో ఎదుగుదల, మానసిక పరిపక్వత, ఏకాగ్రత, పెరుగుతుంది. మంచి ఆలోచన శక్తి పెరుగుతుంది. కరోనా విపత్కర పరిస్థితుల అనంతరం ఆహారపు అలవాట్లు, వ్యాయామం, పరిశుభ్రత వంటి అంశాలలో ప్రజలలో అవగాహన స్థాయి పెరిగింది.

ముఖ్యంగా మంచి ఆరోగ్యం కోసం శ్రద్ధ ఎక్కువైంది. శరీర శ్రమతో కలిగే ప్రయోజనాలను వివరించేందుకు ప్రభుత్వం వివిధ రకాల ఆటల పోటీలను అవగాహనా దస్సులను నిర్వహిస్తుంది.

నడకతో మంచి ఆరోగ్యం

రోజుకు గంటన్నర నడకతో మంచి ఆరోగ్యంతో పాటు, శరీర దారుఢ్యం పెరిగింది. అడుగుల నడక రోగాలను దూరం చేస్తుందనడంలో సందేహం లేదు. ముఖ్యంగా శరీరంలో షుగర్ బీపీ పెరగకుండా ఉంటుందని వైద్యుల కూడా సలహాలు ఇస్తున్నారు. **- జి.శంకరరాజు, హెల్త్ అసిస్టెంట్, కార్వేటినగరం**

షుగర్ నియంత్రణలో ఉంది..

గత 20ఏళ్లుగా వాకింగ్ చేస్తున్నాను. రోజూ సాయంత్రం సమయంలో 40నిమిషాల పాటు నడుస్తున్నాను. షుగర్ నియంత్రణలోనే ఉంది. బలహీనత అంటూ తెలియడం లేదు. ఆరోగ్యంగానే ఉంటున్నా.
- జి.లోకానందం, కార్వేటినగరం

నిద్రబాగా పడుతుంది..

గత 30ఎళ్లుగా వాకింగ్ చేస్తున్నా.. ఉదయం, సాయంత్రం తప్పకుండా వాకింగ్ చేస్తున్నాను. దీనికి తోడు నిద్ర బాగా పడుతోంది.
- జి.పృథ్వి రాజు, పిఈటి, కార్వేటినగరం

వాకింగ్ తప్పనిసరి..

గుండెకు స్టెంట్ వేసిన తరువాత వాకింగ్ తప్పనిరి, గత 20సంవత్సరాలుగా వాకింగ్ చేస్తున్నా.. వాకింగ్ వలన శరీరంలో ఉండే నరాలన్నీ కదలడం వలన రక్త ప్రసరణ బాగుంటుంది. తద్వారా మనిషి శక్తిని పుంజుకుంటారు.
- కే.ఉదయ్, ఉపాధ్యాయులు, కార్వేటినగరం

పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్ రాజీనామా

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: నగరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎ.తిరుమల రెడ్డి, డైరెక్టర్ నాగరత్నం తమ పదవులకు శనివారం రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల రీత్యా తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు తమ రాజీనామా పత్రాలను జిల్లా విభాగ సహకార శాఖ అధికారిణికి వారు అందజేశారు.

టిడిపి నేతలకు సన్మానం

ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం టిడిపి నేతలను ఘనంగా సన్మానించారు. స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, రాష్ట్ర నేత నారాయణ చారి, సీతాపతి, చలపతి, చిన్ని కృష్ణ, నందా రెడ్డి, రామ్మూర్తి, సుబ్రీ తదితరులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. టీడీపీ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలను చేరవేయడంలో ముందు ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు దయానంద్, ఎస్.కె రవి, బద్రీనాథ్, ఎస్వి సతీష్, చంద్రశేఖర్, ఎంజి నాగరాజ్, సతీష్ పాల్గొన్నారు.

రేపు కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: చెన్నై శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్ ఆధ్వర్యంలో సోమవారం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మురళి ఒక ప్రకటనలో తెలిపారు. కంటి సమస్య ఉన్నవారు కంటి పరీక్షలు చేస్తున్న ఒదుకు ఆధార్ కార్డుతో శిబిరానికి హాజరుకావాలని సూచించారు. కంటి సమస్య ఉన్న వారికి ఉచితంగా శంకర్ నేత్రాలయంలో కంటి ఆపరేషన్ చేసి మందులు అందిస్తామన్నారు.

ఘనంగా కృష్ణమూర్తి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి పుట్టినరోజు సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు శనివారం మండల కేంద్రంలో కృష్ణమూర్తికి పాతూరు సర్పంచ్ శివశంకర్ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నాయకలుఉ దుశ్శాలువలతో సత్కరించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ-2 రూపా జయకుమార్, సర్పంచ్ వెంకటేష్,సర్పంచ్ వెంకటేష్, నాయకులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రక్షక దళాలను ఏర్పాటు చేయండి: ఎస్ఐ

ప్రజాశక్తి - సోమల: మండలం లో శాంతిభద్రతల పరిరక్షణకు మహిళా పోలీసుల పరిధిలోని పంచాయతీ కార్యదర్శి వీఆర్వో, వీఆర్ఏలతో గ్రామ రక్షక దళాలను ఏర్పాటు చేయాలని ఎస్ఐ వెంకట నరసింహులు కోరారు. మహిళా పోలీసులతో సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి గొడవలు ఘర్షణలు శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా గ్రామాలలో గ్రామ రక్షక దళాలను ఏర్పాటుచేసి ఏవైనా గొడవలు ఘర్షణలు తలెత్తితే వెంటనే కమిటీలకు తెలియజేసి అనంతరం పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ద్విచక్ర వాహనాలు కార్లు ఇతర వాహనాలు కలిగిన వారు తమ వాహనాలను తమ సొంత స్థలాలలో పార్కింగ్ చేసుకుంటూ సీసీ కెమెరాల నిఘా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు.

మహాభారత యజ్ఞంలో శ్రీకృష్ణరాయభారం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి గ్రామస్తులు భారతం మిట్టలో నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞంలో శనివారం మధ్యాహ్నం శ్రీకృష్ణ రాయబారం హరికథ కాలక్షేపాన్ని రాజమండ్రి వాస్తవ్యులు హరికథ భాగవతారిణి భారతి భక్తులకు కళ్ళకు కట్టినట్టుగా వినిపించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన హరికథ కాలక్షేపం, మహాభారత ఘట్టంలో అతి ముఖ్యమైన ఎంతో ఆసక్తికరమైన ఘట్టం శ్రీకృష్ణ రాయబారం. సంబంధిత ఘట్టాన్ని హరికథ భాగవతారిణి పాటలు పద్యాలతో రాగయుక్తంగా వినిపించగా ప్రక్క వాయిద్యాలు హార్మోనియం సురేష్, తబలా డమరేష్, వయోలిన్ బద్రు సహకారం అందించారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

- ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోల్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సమాజంలో శాంతి, భద్రతలను కాపాడటం మనందరి బాధ్యతని సోషల్ మీడియా లేదా వాట్సాప్లలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్స్ వారే పూర్తి భాధ్యత వహించాలని ఎస్పి మణికంఠ చందోల్ తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలలో కొందరు రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారనే సమాచారం తమ వద్ద ఉందన్నారు. ఇలాంటి పోస్టులు వ్యాపింపచేయడం ద్వారా ప్రజలను భయాందోళనలకు గురిచేస్తే కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. గ్రూపులలో ఎవరైనా ప్రజాశాంతికి విఘాతం కలిగించే విధంగా పోస్ట్ చేస్తే వారిపైనే కాకుండా గ్రూప్ అడ్మిన్లపై కూడా చట్ట పరమైన చర్యలు తప్పవని వివాదాస్పద విషయాలు లేదా తప్పుదారిపట్టించే సమాచారం పంపినవారిని గ్రూప్ నుంచి వెంటనే తొలగించాలని సూచించారు. అసత్య ప్రచారాలు, విద్వేషాలను ప్రోత్సహించే పోస్టులు సష్టించడం చట్టవిరుద్ధమని రెచ్చగొట్టే పోస్టులు, ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం లేదా స్టేటస్లుగా పెట్టడం నిషిద్ధం, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. రాజకీయ విగ్రహాలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల ధ్వంసం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుదనియ హెచ్చరించారు.

టిడిపి నేత ఇంటిపై గుర్తు తెలియని దుండగుల దాడి

- డిఎస్పి కెఎన్ మూర్తి ఆధ్వర్యంలో విచారణ షురూ..

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: టీడీపీ ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షులు జయశంకర్ నాయుడు సోదరుడు రాజశేఖర్ నాయుడు ఇంటిపై అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి వస్తువులను ధ్వంసం చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న నగిరి డిఎస్పి కే ఎన్ మూర్తి శనివారం సంఘటన స్థలానికి చేరుకుని గంధమనేని రాజశేఖర్ నాయుడు, కుటుంబ సభ్యులను విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజశేఖర్ నాయుడు ఫిర్యాదు మేరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. వీరి కుటుంబానికి కచ్చితంగా రక్షణ కల్పిస్తామన్నారు. పూర్తి బాధ్యత మాదే అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇరు వర్గాలు ప్రశాంతంగా ఉండి సమన్వయం పాటించాలన్నారు.

టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని తయ్యూరు పంచాయతీ పెద్దతయ్యూరు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అత్యధిక మెజారిటీతో గెలవడంతో టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నాగరాజు, మాజీ ఎంపిటిసి వెంకటరమణ, బూత్ కన్వీనర్ రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తమ్ముడు నిధిని ఘనంగా సన్మానించారు. భారీ కేక్ కట్ చేసి బాణాసంచాలు పేల్చి మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. నిధి మాట్లాడుతూ.. డాక్టర్ థామస్ గ్రామాలను అభివృద్ధి చేస్తారని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా యువతకు నియోజక వర్గంలో పారిశ్రామిక హబ్ను ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సోమశేఖర్, స్వామినాథం, వెంకటేష్, మధు, పరంధామ, హేమాద్రి, చిరంజీవి, నవీన్, రాజ్కుమార్, గిరిబాబు, హరి పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా తీర్పు..

అధికార పార్టీ క్లీన్ స్వీప్

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- తిరుపతి సిటి

2024 సాధారణ ఎన్నికల ఫలితాలు ఎవ్వరూ ఊహించని విధంగా వెల్లువడ్డాయి. తిరుపతి జిల్లా ప్రజలు ఏకపక్షంగా టిడిపి, బిజెపి, జనసేన కూటమికి మద్దతు తెలపడంతో జిల్లా మొత్తం కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. జిల్లాలో ఒక ఎంఎల్‌ఏ స్థానాని కూడా అధికార పార్టీ దక్కించుకోలేకపోవడం గమనార్హం.

2024 సాధారణ ఎన్నికల ఫలితాలు 2019కి పూర్తిగా భిన్నంగా వెల్లవడ్డాయి. తిరుపతి జిల్లాలో తిరుపతి పార్లమెంట్ స్థానంతో పాటు తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడురు, సూళ్లూరుపేట, సత్యవేడు అసెంబ్లీ నియోకవర్గాలు ఉన్నాయి. తిరుపతి పార్లమెంట్ పరిధిలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇటు తిరుపతి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కానీ, అటు తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కానీ ఒకటంటే ఒక అసెంబ్లీ స్థానాన్ని కూడా అధికార పార్టీ నిలబెట్టుకోలేక పోయింది. 2019 ఎన్నికలో తిరుపతి జిల్లాలో, తిరుపతి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలు వైసిపి కైవసం చేసుకుంది. జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలైన చంద్రగిరిలో డాక్టర్ చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డి, తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తిలో బియ్యపు మదుసూధనరెడ్డి, సత్యవేడులో ఆదిమూలం, సూళ్లూరుపేటలో కింజవేటి సంజీవయ్య, గుడూరులో వరప్రసాద్, వెంకటగిరిలో ఆనం రామనారాయణ రెడ్డిలు ఎంఎల్‌ఏలుగా, తిరుపతి ఎంపిగా బల్లి దుర్గాప్రసాద్ గెలుపొందారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని గోవర్ధన్‌రెడ్డి ఎంఎల్‌ఏగా గెలుపొందడంతో జిల్లా మొత్తం వైసిపి పాగా వేసింది. 2022లో అప్పటి తిరుపతి ఎంపి బల్లి దుర్గాప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందడంతో పార్లమెంట్ స్థానానికి ఉపఎన్నికలు నిర్వహించగా అధికార వైసిపి పార్టీకి చెందిన డాక్టర్ మద్దెల గురుమూర్తి గెలుపొందారు. కాని అందుకు భిన్నంగా 2024 ఎన్నికల్లో జిల్లా ప్రజలు తీర్పు ఇచ్చారు.

జిల్లాలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడో నియోజకవర్గం సర్వేపల్లిలో కూడా కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. చంద్రగిరి పులివర్తి నాని (టిడిపి), తిరుపతి ఆరణి శ్రీనివాసులు (జనసేన), శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్‌రెడ్డి (టిడిపి), వెంకటగిరి కరుగొండ్ల రామకృష్ణ (టిడిపి), గూడురు పి.సునీల్ కుమార్ (టిడిపి), సూళ్లూరుపేట నెలవెల విజయశ్రీ(టిడిపి), సత్యవేడు ఆదిమూలం (టిడిపి), సర్వేపల్లి సోమురెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి (టిడిపి) అభ్యర్థులు గెలుపొందారు. ఒక తిరుపతి పార్లమెంట్ స్థానాన్ని మాత్రం అధికార పార్టీకి చెందిన సిట్టింగ్ ఎంపి డాక్టరు మద్దెల గురుమూర్తి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సిట్టింగ్ ఎంఎల్‌ఏలు అందరూ ఓటమి చెందగా, ఒక సత్యవేడుకు చెందిన సిట్టింగ్ ఎంఎల్‌ఏ ఆదిమూలం మాత్రం తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. అయితే గతంలో వైసిపి ఎంఎల్‌ఏగా గెలుపొందిన తను ఎన్నికల ముందు పార్టీ మారి టిడిపి తీర్థం పుచ్చుకుని, తెలుగుదేశం పార్టీ బిఫామ్‌తో నిలబడి, సైకిల్ గుర్తుపై ఎంఎల్‌ఏగా గెలుపొందారు. 2024 సాధారణ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజవర్గాల్లో వారసులు తమ తల్లిదండ్రుల స్థానాల్లో పోటీ చేయగా ఒక సూళ్లూరుపేట (టిడిపి) మినహా మిగిలిన మూడు ప్రాంతాల్లో వారసులు బొల్తా కొట్టారు. వారంత అధికార వైఎస్‌ఆర్‌సిపి పార్టీకి చెందిన అభ్యర్థులే.

చంద్రగిరి నుంచి సిట్టింగ్ ఎంఎల్‌ఏ డాక్టరు చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డి తనయుడు, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా బరిలో నిలిచి, టిడిపి అభ్యర్థి పులివర్తినాని చేతులో ఓటమి చవిచూశారు. తిరుపతి సిట్టింగ్ ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డి తన కుమారుడు భూమన అభినయ్‌రెడ్డిని వైసిపి అభ్యర్థిగా బరిలో నిలపగా, ఎన్నికలకు ముందురోజు జనసేనలో చేరిన అదే పార్టీకి చెందిన చిత్తూరు సిట్టింగ్ ఎంఎల్‌ఏ అరణి శ్రీనివాసుల చేతులో ఓటమి చవిచూశారు. వెంకటగిరిలో మాజీ ముఖ్యమంత్రి నెదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి నెదురుమల్లి రాజ్యలక్ష్మీ కుమారుడు నెదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వాళ్ల వారుసుడిగా బరిలో నిలిచి, కరుగొండ్ల రామకృష్ణ చేతులో పరాజయం చవిచూశారు. సూళ్లూరుపేట నియోజవర్గంలో మాజీ ఎంపి, మాజీ ఎంఎల్‌ఏ నెలవల సుబ్రమణ్యం కుమార్తె నెలవెల విజయశ్రీ ఆయన వారుసురాలిగా టిడిపి తరపున పోటీ చేసి, అధికార పార్టీకి చెందిన సిట్టింగ్ ఎంఎల్‌ఏ కింజవేటి సంజీవయ్యపై విజయం సాధించారు.

జిల్లాలో నలుగురు వారసులు పోటీ చేయగా ఒకరు మాత్రమే గెలుపొందారు. జిల్లాలో తిరుపతి నుంచి చిత్తూరు సిట్టింగ్ ఎంఎల్‌ఏ, సత్యవేడు నుంచి సిట్టింగ్ ఎంఎల్‌ఏలు ఇద్దరు 2024లో కూడా ఎంఎల్‌ఏగా గెలుపొందారు. కానీ గతంలో వైసిపి తరుపన గెలుపొందిన వీరు ఇప్పుడు సత్యవేడు నుంచి ఆదిమూలం టిడిపి, తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులు జనసేన నుంచి కూటమి అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందడం గమనార్హం. ఏది ఏమైన 2024 ఎన్నికల్లో జిల్లా ఓటర్లు 2019కి పూర్తిగా భిన్నమైన తీర్పును అదించారు. తిరుపతి జిల్లాలో 2024లో శ్రీకాళహస్తికి చెందిన బొజ్జల సుధీర్‌రెడ్డి, సూళ్లూరుపేటకు చెందిన నెలవెల విజయశ్రీలు ఇద్దరు తొలిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టనున్నారు.

బర్డ్‌లో రోగులకు
కృత్రిమ అవయవాల పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుపతి నగరంలోని బర్డ్ ఆసుపత్రిలో 110మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇటీవల తమిళనాడు ధర్మపురికి చెందిన దాత సుబ్రమణియన్ బర్డ్ ఆసుపత్రిలో కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ఆధునీకరణకు రూ.కోటి విరాళంగా అందించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా యూకే సాంకేతిక సహకారంతో ఎండోలైట్ కంపెనీ వారు అత్యాధునిక సాంకేతిక సహకారంతో తయారు చేసిన ఎక్కువ మన్నిక గల కృత్రిమ అవయవాలను ఉచితంగా అందించారు. బర్డ్ ఆసుపత్రి చేస్తున్న సేవలకు గాను ఎండోలైట్ కంపెనీ వారు అసలు ధరలో 50శాతం రాయితీతో అల్యూమినియంతో తయారు చేసిన ఈ కత్రిమ అవయవాలను టీటీడీకి అందించారు. వీటిని ధరించిన రోగులు సాధారణ వ్యక్తుల్లాగే అత్యంత సులభంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా నడవగలుగుతున్నారు. ఇదివరకు తాము జైపూర్, ఇతర ప్రాంతాల్లో తయారైన కృత్రిమ అవయవాలను ఉపయోగించామని, వాటికంటే కూడా ఈ అవయవాలు సౌకర్యవంతంగా ఉన్నాయని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బర్డ్ ఆసుపత్రి డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, రోగుల బంధువులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల:

తెలంగాణ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం ఎదుట ఆయన మీడియాతో మాట్లాడుతూ అహంకారంతో ఉన్న మోదీ, కేసీఆర్, జగన్‌లకు ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రజల ప్రేమను గెలుచుకోవాలి గానీ అహంకారం చూపకూడదని, ప్రజలకు సేవచేస్తే ఆదరించి గెలిపిస్తారని పేర్కొన్నారు. ఈడీ, సీబీఐలను వాడుకుని గెలవాలనుకున్న బీజేపీకి ప్రజలు గుణపాఠం నేర్పారని అన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకష్ణ శ్రీవారిని దర్శించుకున్న తరువాత మీడియాతో మాట్లాడారు. ఈసారి ఎన్నికల్లో మేలు చేసే నాయకులను ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. అలాగే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ తిరుమల వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులకు ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.